# నులి పురుగులను నివారిద్దాం

## నులి పురుగుల మాత్రల పంపిణీలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట/బొల్లారం/సికింద్రాబాద్/బేగంపేట్, జూన్ 20: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. లాలాపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1-19 ఏళ్ల మధ్యలో ఉన్న పిల్లల్లో నులిపురుగుల నివారణకై ఈ మాత్రలు ఉపయోగపడుతాయని చెప్పారు. దీంతో పిల్లలకు రక్తహీనత తగ్గేందుకు, మెరుగైన పోషణ, మానసిక, శారీరక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

● బౌద్ధనగర్ డివిజన్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ యూపీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ ఎలిజబెత్, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● బొల్లారం:జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ బొల్లారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలోని వేదిక్ విద్యాలయంలో జరిగిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో కార్పొరేటర్ హేమ పాల్గొన్నారు. కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తో పాటు విద్య, మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమం , స్వచ్ఛ భారత్ శాఖలు కలిసి సమన్వయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి

బౌద్ధనగర్‌లో విద్యార్థినికి మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

బొల్లారం: విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యులు నాగార్జున,సిబ్బంది

సికింద్రాబాద్: వేదిక్ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ హేమ

### ఎదుగుదలకు ఉపయోగపడుతాయి

● అడ్డగుట్ట : పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం వైద్యులు సాయిశంకర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యయులు పద్మావతి పాల్గొన్నారు.
ఎదుగుదలకు ఉపయోగపడుతాయి

విద్యార్థులకు మాత్రలను వేస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్

● బేగంపేట్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాంగోపాల్‌పేట్, బేగంపేట్ డివిజన్ లలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో కార్పొరేటర్ చీర సుచిత్ర, అలాగే బేగంపేట్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో కార్పొరేటర్ మహేశ్వరిలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

బేగంపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర

### కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నామాలగుండులో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,జూన్ 20 : పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని నామాలగుండులో కార్పొరేటర్ హేమ పర్యటించి పారిశుద్ధ్య కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో ఎక్కడ చెత్త కనపడకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### దరఖాస్తుల స్వీకరణ

దరఖాస్తులను స్వీకరిస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతా రమేష్

అడ్డగుట్ట, జూన్ 20 : రానున్న బోనాల ఉత్సవాల నేపథ్యంలో నిధుల మంజూరు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ తెలిపారు. గురువారం కార్పొరేటర్ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల వేడుకలని ఆమె గుర్తు చేశారు.

### పీజీ డిప్లామా కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విదేశీ భాషల పీజీ డిప్లామా కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. జర్మన్, ఫ్రెంచ్ భాషల్లో పీజీ డిప్లామా కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్ సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

### వచ్చే ఫిబ్రవరిలో.. ఆదర్శ వివాహాలు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 20: మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరిలో ఆదర్శ వివాహాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జై నందన్న తెలిపారు. అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని తార్నాకలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ వివాహాలపై తీర్మానం చేసినట్లు చెప్పారు. ఆదర్శ వివాహం చేసుకోవడానికి ఆసక్తి ఉన్న జంటలు 9392348185, 7981705919, 9652457014 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బాల రాజ్‌గౌడ్, రామలింగం, రాజమల్లు, కుక్కల శ్రీను, రేణుకమ్మ, సుగుణమ్మ, సీమ, భారతమ్మ, మంజుల, హేమ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

బేగంపేట్, జూన్ 20: ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండండి అని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్రాజు సూచించారు. గురువారం బేగంపేట్‌ని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో సికింద్రాబాద్, బేగంపేట్‌లలోని కిమ్స్-సన్‌షైన్ ఆసుపత్రి వైద్య సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు-నివారణ అంశాలు, ట్రాఫిక్ నిబంధనలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సుమారు వందమంది సిబ్బందికి అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా.. శ్రీ గణేష్ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేయించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

స్పీకర్ గడ్డం ప్రసాద్ చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్, పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు

మారేడ్‌పల్లి, జూన్ 20: కంటోన్మెంట్ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ఎన్నికైన శ్రీ గణేష్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తన చాంబర్‌లో శ్రీ గణేష్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహన్ రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


**ఆర్థికంగా ఎదగాలి:** మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందేందుకు స్వయం సహాయక రుణాలు ఎంతగానో దోహదపడుతాయని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం న్యూ బోయిన్‌పల్లిలో బాపూజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి జేఎన్ ఆర్,లాస్య గ్రూపు సంఘాలకు మంజూరైన రూ.20లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్య,కవిత,పద్మ,సరస్వతి,నవీన్,మల్లికార్జున్,రాజు తదితరులు పాల్గొన్నారు. - బొల్లారం,జూన్ 20:


**కేంద్ర మంత్రులకు స్వాగతం**

కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి స్వరాష్ట్రానికి విచ్చేసిన గంగాపురం కిషన్‌రెడ్డి , బండి సంజయ్‌లకు బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి బేగంపేట విమానాశ్రయంలో సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. - సికింద్రాబాద్,జూన్ 20:

### మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

ఇమ్మడి నర్సింగ్ (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 20: మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్‌లోని అశోక్ కాలనీలో నివాసముండే ఇమ్మడి నర్సింగ్ 26 ఏళ్లపాటు రైల్వేలో ఉద్యోగిగా పనిచేశాడు. ఆ తరువాత మతిస్థిమితం కోల్పోవడంతో ఎర్రగడ్డ ఆస్పత్రిలో నెలపాటు చికిత్స అందించారు. ఈ నెల 15న ఉదయం నర్సింగ్, అతడి భార్య శాంత, కొడుకు రోహిత్, కూతురు నీలిమ కలిసి మెట్టుగూడలోని రైల్వే ఆస్పత్రికి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చారు. ఉదయం పదకొండ గంటల సమయంలో నర్సింగ్ తనకు ఆకలిగా ఉందని టిఫిన్ చేసి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు కంగారు పడి అంతటా వెతికారు. అతడి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### యువతి అదృశ్యం

శిరీన్ బేగం(ఫైల్)

కార్యాలయంలో సమావేశం ఉందని చెప్పి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్త్ లాలాగూడలోని నూరి పాన్ షాప్ సమీపంలో నివాసముండే మీర్జా రసూల్ బేగ్‌కు నలుగురు సంతానం. అందులో చిన్న కూతురు శిరీన్ బేగం (27) మూడు నెలలుగా నానక్‌రాంగూడలోని ల్యాంకో హిల్స్ లో ఉన్న యాక్సెంచూర్ కంపెనీలో పనిచేస్తోంది. వర్క్ ఫ్రం హోం సౌకర్యం ఉండడంతో విధులు ఇంటినుంచే నిర్వర్తిస్తోంది. ఈ నెల 18న ఉదయం ఆఫీస్‌లో సమావేశం ఉందని చెప్పి, ల్యాప్‌టాప్ బ్యాగ్ తీసుకుని వెళ్లింది. ఎంతకీ తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.
సాయంత్రం తాను వివాహం చేసుకుంటున్నానని, తన గురించి వెతకకూడదని శిరీన్ బేగం తన సోదరుడు మీర్జా సాజిత్‌బేగ్‌కు మెసేజ్ పంపించింది. వెంటనే శిరీన్ బేగం ఫోన్‌కు ప్రయత్నించగా అందుబాటులో లేకపోయింది. ఆమె గురించి వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళి

మారేడ్‌పల్లి, జూన్ 20: సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ చౌరస్తాలోని ఎస్వీఐటీ కళాశాల ఆడిటోరియంలో గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ దశ దిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, బోయిన్‌పల్లి, మోండా మార్కెట్‌కు చెందిన పలువురు వ్యాపారులు, కార్మికులు తరలివచ్చి శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సిహెచ్. మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్, జగదీశ్వర్‌రెడ్డి, జోగు రామన్న, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఏలూరు ఎంపీ పుట్టా మ హేష్ కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, ఎగ్గెం మల్లేశం, బండ ప్రకాశ్ ముదిరాజ్, నవీన్‌రావు, బల్మూరి వెంకట్, సురభి వాణిదేవి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, సుదీర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, వివేక్ ,మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్, బండారు లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, వినోద్ రావు, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్,మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు సోమా భరత్ కుమార్, దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజీవ్ సాగర్, పల్లె రవికుమార్, రావుల శ్రీధర్‌రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నివేదిత, మన్నె గోవర్ధన్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులుహాజరై తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కుటుంబ సభ్యులను పరమర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.


శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు

### శంకర్ యాదవ్ చిత్రపటానికి మంత్రుల నివాళి

తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు బీర్ల అయిలయ్య, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్ తదితరులు హాజరై నివాళులర్పించారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఓదార్చుతున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

ఎస్వీఐటీ ఆడిటోరియంలో జరిగిన శంకర్ యాదవ్ దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సీహెచ్. మల్లారెడ్డి తదితరులు

తలసాని శంకర్‌యాదవ్ దశదిన కర్మ సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ కళాశాలలో ఆయన చిత్ర పటానికి బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరిలు పాల్గొని పూల మాల వేసి నివాళులర్పించారు.

### అగ్నిప్రమాద స్థలం పరిశీలన

అడ్డగుట్ట, జూన్ 20 : మెట్టుగూడ ఆలుగడ్డ బావి రైల్వే బ్రిడ్జి వద్ద రైల్వే బోగిలో ఉన్నట్టుండి గురువారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ ప్రమాదస్థలానికి చేరుకొని పరిస్థితిని రైల్వే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. భోగిలో ఎలక్ట్రికల్ వర్క్ నడుస్తుండడంతో విద్యుదాఘాత వల్ల మంటలు చెలరేగాయని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కార్పొరేటర్ రాసూరి సునీత, రైల్వే అధికారులు తెలిపారు.